రాఘవేంద్రరావుకు సురుచి సత్కారం

ప్రజాశక్తి-మండపేట

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చేసిన సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావును మండలంలోని తాపేశ్వరం సురుచి ఫుడ్స్ శనివారం ఘనంగా సత్కరించింది. రాఘవేంద్రరావు సురుచి పిఆర్ఒ వర్మ మర్యాదపూర్వకంగా కలిసి బాహుబలి కాజాను అందజేశారు.

బాహుబాలి కాజా అందజేస్తున్న దృశ్యం

'పది'లో మెరుగైన ఫలితాలకు మాస్టర్ ప్లాన్

- ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్
- సి, డి గ్రేడ్ విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-అమలాపురం

పదవ తరగతి పరీక్షల్లో సోమవారం నుండి మొదలుకానున్న నేపథ్యంలో ఉత్తమ ఫలితాలు సాధనకు విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజు ప్రత్యేక తరగతుల ద్వారా శిక్షణ ఇవ్వడంతోపాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కషి చేస్తున్నారు.

ప్రతి పాఠశాల లోను పిల్లల చదువు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. సి, డి గ్రేడుల విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు కషి చేస్తున్నారు జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు గడిచిన నవంబర్ నెల నుంచి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా శిక్షణతో పాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 9 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. వారంలో ఒకరోజు విద్యార్థులకు పరీక్ష పెట్టి సామర్థ్యాన్ని గుర్తిస్తున్నారు.

పరీక్షా ఫలితాలు ఆధారంగా, చదువులో వెనకబడిన విద్యార్థులను సి, డి గ్రేడ్ లుగా విభజించి ఒక్కొక్క ఉపాధ్యాయుడు 10 మంది విద్యార్థుల చొప్పున దత్తత తీసుకుని, ప్రత్యేక శిక్షణ ఇచ్చి మినిమం పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా ఆత్మస్థైర్యం పెంపొందేలా ప్రత్యేక కార్యాచరణ ద్వారా తర్ఫీదును ఇవ్వడం జరిగిందని అమలాపురం జవహర్ లాల్ నెహ్రూ పురపాలక సంఘ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.ఘనసత్యనారాయణ, మహాత్మా గాంధీ పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఆర్.కామేశ్వరరావు తెలిపారు. గత ఏడూ కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

అమలాపురంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధిస్తున్న సిబ్బంది

నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి

ఈ విద్యాసంవత్సరంలో మా పాఠశాల నుంచి 107 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరవుతున్నారు. ఇందులో 73 మంది బాలురు, 34 మంది బాలికలు ఉన్నారు. టెన్త్ విద్యార్థులకు ప్రత్యేకంగా 13 మంది ఉపాధ్యాయులచే శిక్షణ ఇచ్చాము. టెన్త్ పరీక్షల్లో నూరు శాతం విద్యార్థులు ఫలితాలు సాధించే విధంగా కార్యాచరణ రూపొందించాము. సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్ల మున్సిపాలిటీ నుంచి ఒక్కొక్క విద్యార్థికి రోజుకు రూ.20 చొప్పున స్నాక్స్ కొరకు అందజేసేవారు.

-కె.ఘనసత్యనారాయణ, హెచ్ఎం, మున్సిపల్ ఉన్నత పాఠశాల, కొంకాపల్లి

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

గత నవంబర్ నుంచి ఉదయం, సాయంత్రం టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసి ప్రతి వారం పరీక్షలు నిర్వహించాము. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను సి, డి కేటగిరిలో విభజించి సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ ఏర్పాటు చేశాము. రివిజన్ చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నాము. మా పాఠశాల నుంచి మొత్తం 145 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు ఇందులో 83 మంది బాలు రు, 62 మంది బాలికలు.

-బిఆర్.కామేశ్వరరావు, హెచ్ఎం, మున్సిపల్ ఉన్నత పాఠశాల, అమలాపురం

దస్తూరి బాగుంటేనే అదనంగా మార్కులు

పరీక్షల్లో దస్తూరి బాగా రాస్తే అదనంగా మార్కులు వచ్చే అవకాశం ఉంది. పరీక్షలు దగ్గర పడిన సమయంలో కొత్త పాఠాలు చదవకుండా ఇంతకుముందు చదివిన పాఠాల్ని రివిజన్ చేసుకుంటే ఉపయోగం ఉంటుంది. మా పాఠశాల్లో ఉపాధ్యాయులు నిర్వహించిన స్టడీ అవర్స్ నాకెంతగానో ఉపయోగపడ్డాయి. పబ్లిక్ పరీక్షల్లో 550 పైచిలుకు మార్కులు సాధిస్తానని నమ్మకం ఏర్పడింది.

- సత్తి వింధ్య, టెన్త్, విద్యార్థిని, మున్సిపల్ ఉన్నత పాఠశాల, అమలాపురం

పరిశ్రమల స్థాపనకు చొరవ చూపాలి

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు చొరవ చూపాలని ఎగుమతుల ప్రోత్సాహక మండలి సభ్యులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. శనివారం కలెక్టర్ వారి ఛాంబర్ లో 7వ జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రోత్సాహక మండలి ద్వారా జగనన్న బడుగు వికాసం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం అమలుకు సంబంధించి శాఖల వారీగా అందిన దరఖాస్తులు పెండింగ్ దరఖాస్తులు తిరస్కరించిన దరఖాస్తులపై సమీక్షించారు. కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకై స్థానికంగా మెరుగైన అవకాశాలు ఉన్న దష్ట్యా అధికంగా యూనిట్ల స్థాపనకు ప్రాధాన్యత కల్పించి జీవనోపాధులు మెరుగుపరచాలన్నారు. స్థానిక రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీలు పంట కాలువలు లో పేరుకు పోయిన గుర్రపు డెక్క తూడు తొలగింపుకు వినియోగించే ఎక్స్ 200 యంత్రాలు మంజూరు చేయాలని, ఆ యంత్రాల ద్వారా ప్రైవేటు పనులే కాకుండా ప్రభుత్వపరంగా తూడు తొలగింపునకు అవకాశం కల్పిస్తారని అన్నారు. స్టార్ట్, సాఫ్ట్ బొమ్మలు తయారీ యూనిట్లకు మంచి డిమాండ్ ఉందని ఆక్వారంగ యూనిట్లు కూడా స్థానికంగా స్థాపించే దుకు చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన మద్దతు ప్రభుత్వ పరంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి.మురళి, ఎల్డిఎం లక్ష్మీనారాయణ, డిటిసి ఎ.అశోక్ ప్రతాప్ రావు, డిపిఒ ఎస్.మధు సూదన్, మత్స్య శాఖ జెడి షేక్ లాల్ మహమ్మద్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఎడి కె.విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

5న చలో ఢిల్లీ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా... ఏప్రిల్ 5న చలో ఢిల్లీ చేపడుతున్నామని, లక్షలాదిమందితో జరుగుతున్న కార్మిక, కర్షక ఐక్యతా ర్యాలీని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెంవెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. శనివారం అమలాపురం పట్టణంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కరపత్రాలు పంపిణి కార్యక్రమం జరిగింది. ఢిల్లీ కార్యక్రమం జయప్రదానికి షాపుల నుండి కార్మికుల నుండి ప్రజల నుండి ఆర్థిక సహకారం అడుగుతూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర వ్యతిరేక విధానాలపై కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పి.వసంత్ కుమార్, కె.బేబీ గంగారత్నం, జి.దుర్గ ప్రసాద్, అమూల్య, ధనలక్ష్మి, పార్వతి, మరియమ్మ, రాంబాబు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో పన్నుల వసూలు

ప్రజాశక్తి-మండపేట

మార్చి నెలాఖరవు నాటికి ఆస్తిపన్ను చెల్లించిన వారికి ప్రభుత్వం పన్ను రాయితీ ప్రకటించిన నేపథ్యంలో చివరి రోజున రికార్డు స్థాయిలో పన్నులు వసూలయ్యాయి. శుక్రవారం ఒక్క రోజులోనే రూ. 30 లక్షలు మేర ఆస్తిపన్నులు వసూలు కావడం గమనార్హం. మండపేట మున్సిపాల్టీలో ఆస్తిపన్ను డిమాండ్ సుమారు రూ. 6.39 కోట్లగా ఉంది. కాగా మార్చి నెలాఖరు నాటికి పూర్తిగా పన్ను చెల్లించిన భవన యజమానులకు ప్రభుత్వం వడ్డీ రాయితీ ప్రకటించింది. శుక్రవారంతో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో చివరి రోజున పన్నులు చెల్లించేందుకు భవన యజమానులు పోటెత్తారు. పట్టణ ప్రజల ప్రయోజనార్థం మున్సిపల్ కమిషనర్ టి రామ్‌కుమార్ ఆదేశాలు మేరకు మున్సిపల్ ఆర్ఐ వంక ప్రభాకర చౌదరి ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కార్యాలయంలోనే ఉండి భవన యజమానుల నుంచి పన్నులు వసూళ్ల చేస్తున్నారు. ఈ యేడాది రూ.5.70 కోట్ల వరకూ వసూలు చేసినట్టు చెప్పారు. రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కృషిని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, కమిషనర్ రామ్ కుమార్ లు ప్రశంసించారు.

ఇసిజి పరికరం అందజేస్తున్న త్రిమూర్తులు

పిహెచ్‌సికి ఇసిజి బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

పెదపళ్ల పిహెచ్‌సికి శనివారం ఒక దాత రూ.లక్షా 5 వేలు విలువ చేసే ఇసిజిని శనివారం బహూకరించారు. స్థానిక పిహెచ్‌సిలో ఈ మిషన్ లేకపోవడంతో రాజమహేంద్రవరం చెందిన దాతతో పెదపళ్ల మాజీ సర్పంచ్, పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గారపాటి త్రిమూర్తులు సంప్రదించి ఇజిజిని అందించాలని సూచించారు. శనివారం త్రిమూర్తులు చేతుల మీదుగా పిహెచిసి వైద్యాధికారి పి.భవాని శంకర్‌కు ఇసిజి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద సత్యశ్రీ, ఎంపిటిసి సభ్యుడు నెక్కంటి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపేట

బిళ్ళకుర్రు గ్రామ పంచాయతీ నందు గల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, బిళ్ళకుర్రు లింగమ్మ చెరువు ఉపాధి హామీ పని నిమిత్తం డ్వామా పీడీ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి యస్. మధు సూదన్ సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెల్లి లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరం వైసిపి క్యాంప్ కార్యాలయం వద్ద నియోజవర్గ అభివద్ధి ప్రదాత పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు శనివారం పార్టీ శ్రేణులు, ప్రముఖులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఎ దంపతులకు గజమాల వేసి సర్వ సమత ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి ఆశీర్వచనాలు అందించారు. ఎంపిపి కుసుమ వనుజకుమారి ఆధ్వర్యంలో ఎంపిడిఒ కారుపర్తి వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి, కార్యదర్శులు శాలువా కప్పి పూలమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు బాల బాలాజీ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకష్ణ, ఆలయ సహాయ కమిషనర్ ఎంకెటి.నాగ వరప్రసాద్, ఆలయ సిబ్బంది , ధర్మకర్తలు ఎంఎల్ఎను సత్కరించారు. కొండేటి ఫాలోవర్స్ మొగలికుదురులో అనాథాశ్రమంలో భోజనాలు సమకూర్చారు. నగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ నక్కా కృష్ణవేణి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పి.గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో కొండేటి ఫాలోవర్స్ సమకూర్చిన పండ్లు, బ్రెడ్, పాలు గర్భిణులకు అందజేశారు. వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఎంఎల్ఎకు పుట్టినరోజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు **అయినవిల్లి** మండలంలోని విలసలో లెప్రసి ఆస్పత్రిలో పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు కొండేటి ఫాలోవర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు, భోజనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మట్టపర్తి శ్రీనివాస్, బొంతు రాజేంద్రప్రసాద్, పులిదిండి ప్రభాకర్ తాటిపాక జోషి కుమార్, వార జయసావిత్రి, కొనే సునీత, యడ్ల కిరణ్ బాబు, భయ్యా చినబాబు, నంబూరి రామచంద్రరాజు, గుత్తుల నాగబాబు, తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** పి.గన్నవరం నియోజకవర్గ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం వక్కలంకలో సర్పంచ్ వాసంశెట్టి రేవతి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు ఏర్పాటు చేసి వారికి చీర, గాజులు, పండ్లు, పుష్పాలు అందజేశారు. కార్యక్రమంలో వాసంశెట్టి పెదబాబు, ఎంపిటిసి సభ్యుడు పిల్లి సత్యవాణి, యెల్లమెల్లి జయబాబు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి శ్రీనివాస్ పిల్లి సూర్యచంద్రరావు, సచివాలయ కన్వీనర్ వాసంశెట్టి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఎంఎల్ఎకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

లబ్ధిదారులకు 'ఆసరా' చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కులను లబ్ధిదారులకు శనివారం ప్రజాప్రతినిధులు పంపిణీచేశారు.

రామచంద్రపురం డ్వాక్రా మహిళలకు ఆసరా మూడో విడత నిధులు అందించే కార్యక్రమంలో భాగంగా కె.గంగవరం మండలంలో పామర్రు హైస్కూల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. కె.గంగవరం మండలానికి మంజూరైన రూ.114 కోట్ల 72 లక్షల చెక్కులను ఆయన డ్వాక్రా మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో రామచంద్రపురం మండలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ పెట్ట శ్రీనివాసరావు, కోటిపల్లి వైసిపి నాయకులు రేవు శీను, ఎపి ఐడిసి డైరెక్ట ర్ వాసంశెట్టి శ్యామ్, జిల్లా వ్యవసాయ బోర్డ్ సభ్యులు భత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్సి తోట త్రిమూర్తులు అన్నారు. శనివారం అర్తమూరు గ్రామంలో సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు అధ్యక్షతన జరిగిన ఆసరా మూడో విడత చెక్కుల కార్యక్రమానికి ఎంఎల్సి తోట త్రిమూర్తులు, వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్నబాబు, జెడ్‌పిటిసి సభ్యులు కురుపూడి భవాని, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం అర్తమూరు, తాపేశ్వరం, వెలగతోడు, పాలతోడు, ఇప్పనపాడు గ్రామాలలోని గ్రూపులకు 546 గాను రూ. 3,10,47,755 కోట్ల చెక్కును గ్రూప్ సభ్యులకు అందజేశారు. తొలుత సిఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో తాపేశ్వరం, పాలతోడు, వెలగతోడు సర్పంచులు వాసంశెట్టి రాజేశ్వరి శ్రీను, పిల్లా వెంకటలక్ష్మి అరవరాజు, నలమామిడి కపరాజు, వైసిపి నాయకులు, డ్వాక్రా సిసి రవిరాజా, డ్వాక్రా యనిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో మాట్లాడుతున్న మంత్రి వేణు



అర్తమూరులో చెక్కు అందజేస్తున్న ఎంఎల్సి తోట

రథోత్సవంలో పాల్గొన్న యాత్రికులు

ఘనంగా వెంకన్న రథోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం వెం కటేశ్వర స్వామివారి రథోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ దంపతులు కొబ్బరికాయకొట్టి రథాన్ని ప్రారంభించారు రథంపై ఊరేగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కేరళ వాయిద్యాలు, తీన్మార్, గారేడి డప్పువాయిద్యాలు, కళాకారుల నత్యాలు ఆకట్టుకున్నాయి. కాపు నాయకులు అబ్బిరెడ్డి సురేష్, వైసిపి యువత అధ్యక్షులు దూడలఫణి ఏర్పాటు చేసిన భారీ బాణసంచా కాల్పుల ఆకట్టుకున్నాయి.

మాచవరంలో కాలనీవాసుల రాస్తారోకో

చెత్త సమస్య పరిష్కారానికి కాలనీ వాసుల డిమాండ్

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచవరం పంచాయతీ పరిధిలో చెత్తంతా కాలనీల సమీపంలో వేస్తుండడంతో హాడ్కో, నెల్లివారిపేట కాలనీలు వాసులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. చెత్త సమస్యపై పంచాయతీ ఉద్యోగులు, సర్పంచ్ వ్యవహరిస్తున్న తీరుపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దష్టి సారించి కాలనీలకు దూరంగా నివాసం యోగ్యం కాని చోటకు చెత్త తరలించేందు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎంఎల్ఎకు వినతిపత్రం

ప్రజాశక్తి - మండపేట

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని పలువురు ముస్లింలు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. మండపేట జామియా మసీదు స్థలాన్ని ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారని, దాన్ని నిలుపుదల చేసి మసీదు ఆస్తికి రక్షణ కల్పించాలని మసీదు అధ్యక్షులు మహమ్మద్ అతావుర్ రెహ్మాన్ కమిటీ సభ్యులు ఎంఎల్ఎ కు విన్నవించారు. తమకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

కార్టూ'నిజం'

రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. వివరాలు ఇవి..

ఉప్పలగుప్తం ప్రపంచ బ్యాంకు నిధులు రూ.1.86 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణానికి శనివారం విలసవిల్లి సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి శంకుస్థాపన చేశారు. భీమనపల్లి పంచాయతీ సింగరాయపాలెం లో సిరిపల్లి-మునిపల్లి ఆర్ అండ్ బి ప్రధాన రోడ్డు నుండి విలసవిల్లి మీదుగా కామనగరువు పంచాయితీ రెడ్డిపల్లి వరకూ సుమారు 2.6 కి.మీ.మేరా ఈ రోడ్డు నిర్మించనున్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి విశ్వరూప్ కు సర్పంచ్ ఊర్మిళాదేవి,గ్రామాల ప్రజలు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను,వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్,కోలా ఏసు, పుత్సల ఏసు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న విలసవిల్లి సర్పంచ్

అమలాపురం రూరల్ అమలాపురం రూరల్ మండలం కామనగరువు పంచాయతీ పరిధిలోనీ బివిఆర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, బాలయోగి కాలనీల్లో సుమారు రూ.20 లక్షల పంచాయతీ నిధుల నుండి సీసీ రోడ్లు వేయుటకు సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ శనివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజలపూడి భాస్కరరావు, ఎంపిటిసి సభ్యుడు మెండు గంగాభవానీ, వార్డు సభ్యులు జొన్నడ పల్లాలమ్మ, గుత్తుల నాగేంద్ర, కుంచె దుర్గ అనీల్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజచేస్తున్న కామనగరువు సర్పంచ్

అల్లర్ల కేసుల ఎత్తివేత నిర్ణయం వెనక్కు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం అల్లర్ల కేసులు ఎత్తేస్తామని సిఎం జగన్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. దళిత ప్రజా సంఘాల సమావేశం స్థానిక ఈదరపల్లి అంబేద్కర్ భవన్ లో జరిగింది. నాయకులు మాట్లాడుతూ అమలాపురం అల్లర్ల కేసులో నిందితులందరినీ అరెస్టు చేసి అల్లర్ల వెనుక ఉన్న సూత్ర పాత్రధారులను గుర్తించాలని సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు సమావేశంలో జంగా బాబురావు, నెల్లి లక్ష్మీపతి, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, పేయ్యల శ్రీనివాసరావు నాగ బత్తుల ప్రసాదరావు, పెనుమాల చిట్టిబాబు, ములపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా ఈదరపల్లి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని నిరసన తెలిపారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి కె.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఉండ్రు ఫణీంద్ర లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా డివివిఎస్.మూర్తి, ఉపాధ్యక్షునిగా కుడిపూడి త్రినాథరావు, కార్యదర్శిగా బడుగు భాస్కర్ జోగేష్, లైబ్రరీ సెక్రటరీగా గుండాబత్తుల రవితేజ, కోశాధికారిగా మోరం చిన్నబ్బాయి, కార్యవర్గ సభ్యులుగా పినిపే రాధాకృష్ణ, యాలంగి సత్యనారాయణ, ఎన్‌వి.కృష్ణమూర్తి, కొంకి రాజామణి, మెరుగుపువ్వు మోహనరావు, సంసాని అనిల్ లు ఎన్నికయ్యారని కె.సత్యనారాయణ తెలిపారు. నూతన కార్యవర్గానికి న్యాయవాదులు కూచిమంచి మల్లపరాజు, డి.బి.లోక తదితరులు అభినందించారు. **అయినవిల్లి** అమలాపురం బార్ అసోసియేషన్ కార్యదర్శిగా మండలానికి చెందిన న్యాయవాది బడుగు భాస్కర్ జోగేష్ ఎంపికయ్యారు. జోగేష్‌కు బి.వెంకటరావు, విఎల్ఎన్.రామ్, కె.శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

ఎంఎల్సి ఇజ్రాయేల్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎంఎల్సిగా విజయం సాధించి మొదటి సారిగా తన స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా శనివారం అమలాపురం మండలం సర్పంచ్‌లు మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు నక్క అరుణకుమారి ఆధ్వర్యంలో ఎంఎల్సి బొమ్మి ఇజ్రాయేల్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇజ్రాయేల్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లు రేలంగి దుర్గారావు, దాసరి అరుణ, పందిరి విజయ, చెల్లుబోయిన నాని, పొణకల గణేష్ పేరూరు గ్రామ కార్యదర్శి సూరపరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్సి ఇజ్రాయిల్ సన్మానిస్తున్న దృశ్యం

ధాన్యం కొనుగోలుపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

రాయవరంలో ఎంపిడిఒ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పిం చారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 14651 ఎకరాలలో వరి సాగవుతుండగా 55 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తుందని అంచనా వేశామన్నారు. ప్రతి ఆర్‌బికెలో గ్రామ వ్యవసాయ సహాయ కుడు, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారన్నారు. సాధారణ రకమునకు 75 కేజీల బస్తాకు రూ.1530, ఏ గ్రేడ్ సన్న రకాలకు రూ.1545గా నిర్ణయించా మన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండల పరిషత్ కార్యాల యంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు పై సహకార సొసైటీ సిఇఒలకు, గ్రామ రెవెన్యూ అధికారులకు, వ్యవసాయ సహాయకులకు, ధాన్యం కొనుగోలు సిబ్బందికి అవగాహన నిర్వహించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

కాకినాడ - జొన్నాడ ఆర్ అండ్ బి రోడ్డుపై మండలంలోని కొత్తూరు సెంటర్ సమీపంలో కోళ్ల ఫారం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కౌలు రైతు మృతి చెందారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాలివి.. గుమ్మిలేరుకు చెందిన కౌలు రైతు బుంగ పూసయ్య (52) ద్విచక్ర వాహనంపై కొత్తూరు సెంటర్లో గల పురుగు మందుల దుకాణానికి వస్తున్నారు. ఇంతలో అతనిని వ్యాన్ ఢీ కొనడంతో తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సెనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం యల్లమిల్లి గ్రామంలో శనివారం రైతు భరోసా కేంద్రం వద్ద మార్క్ ఫెడ్ వారి శనగలు కొనుగోలు కేంద్రం రబీ-22-23 సీజన్ గాను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటి బాబు మాట్లాడుతూ రైతులకు తాము పండించిన పంటలకు మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, కావున రైతులు దళారుల వద్ద మోసపోవద్దని, కావున రైతు సోదరులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంపీపీ చలగళ్ల దొరబాబు మాట్లాడుతూ శనగలు క్వింటాల్ కు రూ. 5,335 అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ అధికారి మంజుల, ఏఎంసి చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, జెడ్పీటీసీ పరిమి వెంకటలక్ష్మి, మంగతాయారు బాబు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పోకల వెంకట్రావు, కందుల చిట్టిబాబు, కేతిని బాబీ, అడబాల రామారావు, జాస్తి వసంత్, కోన గంగార్డ్, ఉండపల్లి జెమ్మి, తాళ్లూరి మధు కుమార్, ఎమ్ పిడిఒ వెంకట్రామన్, మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి, ఉద్యాన సహాయకులు కె ఉదయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

జగన్ పాలనకు చరమగీతం పాడండి

మాజీ మంత్రి యనమల రామకృష్ణ

ప్రజాశక్తి - కోటనందూరు

జగన్ పాలనకు చరమ గీతం పాడాలని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శనివారం రాత్రి కోటనందూరు మండల నాయకులు, కార్యకర్తలు అంకమ్మ రెడ్డి రమేష్ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ జగన్ పరిపాలన అంతా దోచుకో దాచుకో అనే నినాదంతో సాగుతుందని రాష్ట్రంలో సహజ వనరులను దోచేస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి ఏమి జరగలేదని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు. జగన్ పాలనలో ఎస్సీ, బీసీ వర్గాలపై దాడులు పెరిగాయని అన్నారు. తుని నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ యనమల దివ్య, యనమల కృష్ణుడు, గాడి రాజబాబు, షేక్ నవాజ్ జానీ, ఎస్సీ, అంకిరెడ్డి బుల్లిబాబు, లెక్కల భాస్కర్ పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే యువతకు ఉపాధి కల్పన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభించాయని, ప్రస్తుత నిరుద్యోగ యువత తీవ్రంగా కలత చెందుతోందని పిఠాపురం మాజీ ఎంఎల్ఏ ఎస్వీఎస్ ఎన్ వర్మ అన్నారు. కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన ఎంఓయూ లే జగన్ ప్రభుత్వం కొత్తగా ఎంఓయూ చేసినట్లుగా తిరిగి చూపిస్తోందన్నారు. కియా సంస్థ ఇందుకు ఉదాహరణ. జాబ్ క్యాలెండర్ చెప్పి ఒక్క ఉద్యోగం కల్పించలేదని, బ్రాండ్ పేరుతో, మాంస విక్రయ కేంద్రాల్లో తప్ప ఎక్కడా యువతకు అవకాశాలు కల్పించలేదన్నారు. కాకినాడ నగర మాజీ ఎంఎల్ఏ వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశాఖలో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సు యువతను మోసగించడానికేనన్నారు. అల్లుమల్లు విజయకుమార్, కొల్లబత్తుల అప్పారావు పాల్గొన్నారు.

గడప గడపకూ..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పి. వేమవరంలో శనివారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎలిశెట్టి నరేష్, అత్తిలి రాంబాబు, మాజీ సర్పంచ్ ఎలిశెట్టి భీమన్నదొర, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు మూడు దఫాలుగా రూ.32 కోట్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలంలోని మహిళా సంఘాలకు మూడు దఫాలుగా ఇప్పటి వరకూ రూ.32 కోట్లు అందజేసినట్లు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ తెలిపారు. కోరంగిలో ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన జరిగిన ఆసరా సభలో ఎంఎల్ఎ మాట్లాడారు. మండలంలో 1485 మహిళా సంఘాలకు ప్రభుత్వం అందించిన రూ. 11 కోట్ల 24 లక్షల చెక్కును ఈ సందర్భంగా మహిళా సంఘాలకు అందజేశారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను ఆసరాగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి శ్రీరమణి, జడ్పిటిసి దొమ్మేటి సాగర్, వైస్ ఎంపిపిలు కొనకాటి లలిత, ధూళిపూడి నాగేంద్రప్రసాద్, సర్పంచులు సమ్మెట్ల అక్కుడు టిల్లపూడి నాగేశ్వరరావు, వైకాపా రాష్ట్ర నాయకులు కుడిపూడి శివన్నారాయణ, రాయుడుగంగాధర్, కాదా గోవింద్ కుమార్, గ్రామ సర్పంచ్ పెయ్యల మంగేష్, మండలం మహిళా సమైక్య అధ్యక్షురాలు దండుప్రోలు సూర్య రత్నం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - పెద్దాపురం

డ్వాక్రా మహిళలకు జగనన్న ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.స్థానిక నాయుడుపేట వీరాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా సోమరాజు - వీరబ్రహ్మం మండపంలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ లు నెక్కంటి సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిలర్లు, ఓలేటి వీరరాఘవులు, పెరుబోటి అలివేలుమంగ, యండమూరి విజయ లక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు రఫీ,మెప్మా సీఎంఎం వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యానాం వార్తలు

కూలిపోయిన కన్వేయర్ .... (ఇన్‌సెట్‌లో) జగన్నాథరావు మృతదేహం

రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంతో...

కార్మికుని మృతి

ప్రజాశక్తి - యానాం

యానాం స్థానిక దరియాలతిప్ప గాయత్రి రైస్‌మిల్ యాజమాన్యం నిర్లక్ష్యంతో శనివారం దరియాలతిప్ప గ్రామానికి చెందిన కార్మికుడు కోరుకొండ జగన్నాథరావు (47) మతి చెందాడు. జగన్నాథరావు పదేళ్లుగా అదే రైస్ మిల్లులో లారీ క్లీనర్‌గా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం యథావిధిగా విధులకు హాజరవగా రైస్ మిల్లు యాజమాన్యం ఆదేశాలతో తన క్లీనర్ పని కాక బియ్యం బస్తాల కన్వేయర్ బెల్ట్‌ను విప్పాలని యాజమాన్యం చెప్పింది. బెల్ట్‌ను విప్పుతుండగా ఒక్కసారిగా కన్వేయర్ అతడి మీద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. తోటి కార్మికులు హుటా హుటిన యానాం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శేరు నూకరాజు సు నమోదు చేసినట్లు తెలిపారు.

జగన్నాథరావు కుటుంబాన్ని ఆదుకోవాలి : సిఐటియు

కార్మికుడు జగన్నాథరావు కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని, భార్య ధనలక్ష్మికి అదే రైస్ మిల్లులో పని కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. గాయత్రి రైస్ మిల్లు యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.

నీటిని పొదుపుగా వాడాలి

సకల జీవకోటికి నీరే ప్రాణాధారం అని అటువంటి నీటిని పొదుపుగా వాడాలని రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కెవివి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. యానాం దరియాలతిప్ప గ్రామంలో స్థానిక డాక్టర్ కెఆర్ నారాయణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నీటి సంరక్షణ పై విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా హెచ్‌ఎం పద్మశ్రీ యానాం ఉపాధ్యక్షుడు కాశీ జానకిరాముడు జెవివి సైన్స్ క్యాలెండర్‌ను అందజేశారు..

గ్రీన్ ఎర్త్ - క్లీన్ ఎర్త్ పై అవగాహన ర్యాలీ

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు గ్రీన్ ఎర్త్ క్లీన్ ఎర్త్ అనే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయవీరన్ ఆధ్వర్యంలో కనకాల పేటలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్ ఎర్త్ క్లీన్ ఎర్త్ పై అవగాహన కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం కనకాలపేట గ్రామ పెద్దల ఇండ్లల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ గణేషన్, ప్రిన్సిపాల్ పి.వేలాయుధం, హెచ్ఓడి చంద్రశేఖరన్, వివిఎల్ పి రాజు తదితరులు పాల్గొన్నారు.

టెన్షన్.. అటెన్షన్..

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు కార్మికులు, కర్షకులు ముక్తకంఠంతో నినదించేందుకు సమాయత్తం అవుతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న విషయం విదితమే. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చింది. మరో వైపు దేశంలో అత్యధిక శాతం మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని ఎండగట్టి అన్నం పెడుతున్న అన్నదాతల కడుపు కొట్టేందుకు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చేందుకు ప్రయత్నించిన విషయం విదితమే. ఢిల్లీ వీధుల్లో రైతులు నిర్వహించిన సుదీర్ఘ పోరాటం కేంద్ర ప్రభుత్వాన్ని నిలువరించి ప్రజాతంత్ర శక్తులకు స్ఫూర్తిని నింపింది. మరోవైపు అధిక ధరల మోత మోగిస్తోంది. కార్పొరేట్‌లకు ఊడిగం చేస్తూ ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తోంది. ఈ నేపథ్యంలో కార్మికులు, కర్షకులు మరోసారి సమరశంఖారావం పూరించారు. ఈ నెల 5న తలపెట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. గత కొన్ని రోజులుగా కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు, గ్రూపు మీటింగ్‌లు రైతులను, కార్మికులను పోరాటం వైపు నడిపిస్తున్నాయి.

టెన్షన్... టెన్షన్..

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ పాఠశాలలో గతేడాది ఫలితాలు తలకిందుల వడంతో ఉపాధ్యాయులలోనూ టెన్షన్ వాతావరణం నెలకొంది. కొన్ని రోజులుగా నిర్వహించిన డైలీ, వీక్లీ టెస్ట్‌లు మంచి ఫలితాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే విధంగా విద్యాశాఖ అమలు చేసిన 'టాప్' ప్రోగ్రాం, ఆల్ ఇన్ ఒన్ పుస్తకాల పంపిణీ విద్యార్థుల అధ్యయనానికి కొంత తోడ్పాటు ఇచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్లను పర్యటించి విద్యార్థుల దుస్తులు సరిగా లేవని, పుస్తకాలకు అట్టలు సరిగా లేవంటూ చర్యలకు దిగిన విషయం విధితమే. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయటంలో శ్రద్ధ చూపని ప్రభుత్వం కుంటి సాకులు చూపిస్తూ ఉపాధ్యాయులపై చర్యలకు దిగటం కక్ష సాధింపు చర్యలేనని ఉపాధ్యాయ సంఘాలు మండిపడ్డాయి. కరోనా కారణంగా అమలు చేసిన లాక్‌డౌన్ ప్రభవం విద్యావ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించింది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ఉమ్మడి ప్రయత్నం జరిగింది. ఏదేమైనా ఈ ఏడాది ఆశాజనకమైన ఫలితాలు వస్తాయనే ఆకాంక్ష సర్వత్రా వ్యక్తమవుతోంది.

కోనసీమ అల్లర్ల ఘటనలో కేసుల రద్దుపై భిన్నాభిప్రాయం

జిల్లాల పునర్విభజన అనతరం కోనసీమ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు ఖరారు చేసింది. ప్రజల మనోభావాలను అడ్డంపెట్టుకుని కేంద్రంలోని బిజెపి రాజకీయంగా ఉపయోగించుకునేందుకు చేసిన ప్రయత్నంలో ఆప్రాంతంలో అల్లర్లు పెచ్చరిల్లాయి. సామాన్య ప్రజలు భయభ్రాంతు లకు గురవ్వటంతో పాటు ప్రశాంతంగా ఉండే కోనసీమలో జరిగిన హింస రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఎట్టకేలకు కోనసీమ జిల్లాకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు ఖరారు చేసిన ప్రభుత్వం దొడ్డి దారిన అల్లర్లకు కారకులైన వారిని రక్షించే పనిలో పడిందనే అభిప్రాయం అన్ని వర్గాల్లోనూ వ్యక్తమవుతోంది. హింసకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత నుంచి పాలక ప్రభుత్వాలు తప్పుకోవటమే కాకుండా రాజకీయంగా లబ్ధిపొందేందుకు అవకాశవాద నిర్ణయాలు చేయటం ఆందోళన కల్గిస్తోంది. జిల్లాలో దళితులపై వరుస దాడులు జరుగుతున్న ఈ తరుణంలో ఇటువంటి నిర్ణయంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి

అధికార పార్టీలో అ'టెన్షన్'

వై నాట్ 175 అంటూ నిన్న మొన్నటి వరకూ ప్రకటనలు గుప్పించిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులలోనూ ఆ పార్టీ అధినాయత్వంలోనూ టెన్షన్ మొదలైనట్లు స్పష్టమవుతోంది. పట్టభద్రుల ఎంఎల్‌సి ఫలితాలలో ఓటమి నుంచి తేరుకోకముందే స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటమే దీనికి కారణమని తెలుస్తోంది. దీంతో క్రమశిక్షణా చర్యల పేరుతో నలుగురు ఎంఎల్‌ఏలను సస్పెండ్ చేసిన విషయం విధితమే. తాజాగా ఈ నెల 3వ తేదీన ముఖ్యమంత్రి జగన్ రాజధానిలో ప్రజాప్రతి నిధులతో సమీక్షా సమావేశం నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు తలరి వెళ్తున్నారు. ఢిల్లీ వెళ్లి వచ్చిన తమ అధినేత ఎటువంటి నిర్ణయాలు ప్రకటిస్తారో అనే ఆందోళన వెంటాడుతోంది. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో వెనుకబడిన ఎంఎల్‌ఏలకు, ప్రజాదారణ కోల్పోయిన వారిన జాబితాను పక్కన పెడతారనే ప్రచారం జరగటంతో ఈ సమీక్షా సమావేశానికి మరింత ప్రాధానత్య సంతరించుకుంది.

సంపూర్ణ ఆహారంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

సంపూర్ణ ఆహారం ద్వారానే శారీరక ఆరోగ్యం,మానసిక వికాసం సిద్ధిస్తుందని, ప్రతి విద్యార్థి సంపూర్ణ ఆహారాన్ని అందించే ఆహార పదార్థాలపై అవగాహన పెంచుకోవాలని పెద్దాపురం ఐసిడిఎస్ ఎసిడిపిఒ ఎ.జ్యోతి అన్నారు. శనివారం పెద్దాపురం మండలం ఆర్.బి పట్నం జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు రాగులు, సజ్జలు, సామలు, అరికెలు, జొన్నలు, మునగాకుల ప్రయోజనాలను వివరించారు. చిరు ధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థా లను పంపిణీ చేశారు. సదస్సులో హెచ్‌ఎం చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ టీవీ రమణమ్మ, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో ఈ నెల మూడో తారీకు నుంచి ప్రారంభమవుతున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ కెహెచ్ నాయక్ తెలిపారు. మొత్తం 521 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగలరని తెలుగు మీడియం 341 మంది ఇంగ్లీష్ మీడియం 180 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. గండేపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో 160 మంది, మల్లేపల్లి 147 మంది, తాళ్లూరు 175 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు దీనికి సంబంధించి రెవెన్యూ, వైద్య సిబ్బంది, పోలీస్ శాఖ అందుబాటులో ఉంటారన్నారు మూడో తేదీ నుండి 15 వరకు ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.

శంకుస్థాపన చేస్తున్న చైర్పర్సన్ మంగతాయారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 20 వ వార్డు పరిధిలోని తలుపులమ్మ వీవర్స్ కాలనీలో 14 వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివద్ధి పనులకు శనివారం మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్లు కట్టా రాజబాబు, విడ దాసరి రాజా, నీలంశెట్టి అమ్మాజీ, యండమూరి విజయలక్ష్మి, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, మున్సిపల్ డిఇఇ ఆది నారాయణ రావు, వైసిపి నాయకులు చింతా శ్రీనివాసరావు, పండు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలి

ప్రజాశక్తి సామర్లకోట

స్థానిక టీటీడీసీలో ఏపీడబ్ల్యూజేఎఫ్ పెద్దాపురం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం ఎండి అధికారి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాతాడ నవీన్ రాజు మాట్లాడుతూ జర్నలిస్టులకు సమస్యలు వస్తే అటు యాజమాన్యాలు ఇటు ప్రభుత్వం కూడా పట్టించు కోకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు వచ్చే వరకూ పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర, జిల్లా నాయకులు మున్నీ, వి.నానాజీ, ఎం.త్రినాధ్, సత్య, లోవరాజు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పెద్దాపురం నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా ఎస్ ఎల్ రెడ్డి, బొడ్డు రామారావు, గౌరవ అధ్యక్షులుగా అలమండ రంగనాథ స్వామి (రమేష్), ఉపాధ్యక్షులుగా మంచె సత్తిరాజు, సిద్దు సహాయ కార్యదర్శులుగా అశోక్, వీరబాబు కోశాధికారిగా ఆనంద్, సభ్యులు కే భాస్కర చౌదరి, ఆర్ రాజేంద్రప్రసాద్, జి రవిబాబు,అలమండ ప్రసాద్, ఈశ్వరరావు,కోటి, అప్పర, బాలు లు ఎన్నికయ్యారు.

మూలపేటలో అన్నదానం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

మూలపేట గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పారిశ్రామికవేత్త ఎం. అఖిల్ ఆధ్వ ర్యంలో శనివారం భారీ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎం అఖిల్

ప్రయాణికులకు తాగునీరు ఏర్పాటు

ప్రజాశక్తి - సామర్లకోట

శ్రీభీమేశ్వర సేవా స్వచంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో కూలింగ్ వాటర్ టిన్‌లను ఏర్పాటు చేశారు. సంఘ అధ్యక్షులు చుండ్రు బలరాం మాట్లాడుతూ ప్రతీ ఏటా వేసవిలో కాంప్లెక్స్‌లో ప్రయాణికుల కోసం కూలింగ్ వాటర్‌టిన్‌లు ఏర్పాటు చేశామన్నారు.

మంచినీటిని అందజేస్తున్న బలరాం

లక్ష్యాన్ని చేరాలంటే త్యాగాలకు సిద్ధపడాలి

పైడా వావ్ టూ కే 23 కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు ఉమేష్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రతి విద్యార్థి తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే కొన్ని త్యాగాలకు సిద్ధపడాలని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు, 7 సార్లు ప్రపంచంలోని వివిధ ఖండాలలో అత్యంత ఎత్తైన పర్వతాలను అధిరోహించిన పర్వతారోహకుడు ఉమేష్ ఆచంట అన్నారు. పైడా విద్యాసంస్థల్లో ప్రారంభమైన వావ్ టూకే 23 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని చేరేందుకు కొన్ని త్యాగాలకు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు.

సభలో మాట్లాడుతున్న అంతర్జాతీయ క్రీడాకారుడు ఉమేష్.

మధ్యతరగతి కుటుంబంలో పుట్టినప్పటికి తనయొక్క ఆసక్తిని గుర్తించి తనతల్లి ముక్కుపుడక తాకట్టు పెట్టి డబ్బులు సమకూర్చితే తాను ఈ స్థితికి చేరుకున్నానని తన బాల్యాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించినపుడు కలిగిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల జాయింట్ సెక్రటరీ నిత్యాశ్రీరామ్ ఉమేష్‌ను దుశ్శాలువా, జ్ఞాపికను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, డిప్లొమా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీన్ వీరభద్రరావు, డిడి. రవీంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్‌లు సూర్య ప్రకాష్, కేశవరావు, ఎస్‌విఎన్. సురేష్ కుమార్, పీడీ శ్రీనివాస్, శాంతి, సుమ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిప్పిస్తానని మోసం

న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్‌కు రైతుల వినతి

ప్రజాశక్తి - కాకినాడ

పట్టాలిప్పిస్తానని రెండు వందల మంది రైతులను మోసం చేసిన సాకా కష్ణారావుపై చర్యలు కోరుతూ జగ్గంపేట మండలం మల్లిపాక గ్రామానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్‌కు శనివారం వినతిపత్రం అందజేవారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్నా భూమికి హక్కులు కల్పించి పట్టాలు ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన వ్యక్తి సుమారు 200 మంది రైతులు వద్ద రూ.20 వేల నుండి 30 వేల వరకు వసూలు చేశాడని తెలిపారు. ఆ సొమ్ముతో ఆ భూమి తన పేరు మీద, తన స్నేహితుడు మునిగేరు మదన్ మోహన్ పేరు మీద పట్టాలు పొంది సాకా కృష్ణారావు పట్టాదారు పాస్ పుస్తకం టైటిల్ డీడ్ వంటి రెవెన్యూ హక్కులు పొందాడని తెలిపారు. తోటి రైతులను మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పభుత్వ అధికారులు స్పందించి తక్షణ విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 1950సంవత్సరం నుండి తమ ఆధీనంలో ఉన్న భూమిని సాగుచేసుకొంటూ తమ పూర్వీకులు కుటుంబ పోషణ సాగిస్తున్నారని అదే బాటలో తాము కూడా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మల్లిపాక గ్రామానికి చెందిన రైతులు

ప్రభుత్వ సంక్షేమ పథకాల బాధ్యత గృహ సారథులదే

ప్రజాశక్తి- కరప

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించే బాధ్యత గృహ సారథులదేనని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. నడకుదురు గ్రామంలో వెలమ కళ్యాణ మండపంలో శనివారం గృహసారథుల శిక్షణకార్యక్రమానికి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకి శ్రీ లక్ష్మీ సత్తిబాబు అధ్యక్షత వహించగా, జడ్పిటిసి వై సుబ్బారావు, సర్పంచులు సమాఖ్య అధ్యక్షులు రొక్కాల గనిరాజు మండల వైసిపి అధ్యక్షులు చింత ఈశ్వరరావు, నడకుదురు గ్రామ సర్పంచ్ దేగల లలిత కుమారి , ఆశాజ్యోతి, నాయకులు సవిలే రాజేష్, కష్ణార్జునరావ్, పైల గోవింద తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

పది పరీక్షలు ఈ నెల 3న జరగనున్న నేపథ్యంలో జొన్నాడ జెడ్‌పి హైస్కూల్లో పలువురు దాతలు సమకూర్చిన పరీక్షా సామగ్రిని ఉపసర్పంచ్ నాండ్ర నాగ మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు తాడి ఆదిత్య రెడ్డి, వైసిపి నాయకులు గొలుగూరి బుచ్చిరెడ్డి, కట్టా సత్య ప్రసాద్ లు శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నేతలు తాడి శ్యాం సుందర్రెడ్డి, అవిడి శ్రీనివాస్, ద్వారంపూడి ఇంద్రారెడ్డి, చిట్టిబాబు, సత్తి రామారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**రామచంద్రపురం** కె.గంగవరం మండలంలోని దంగేరు జెడ్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో పాటించాల్సిన మెలకువలను ప్రొఫెసర్ డాక్టర్ కెవియెస్‌జి.మురళికృష్ణ వివరించారు.

తాగునీటిని వృథా చేయొద్దు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

భావితరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటిని వృథా చేయొద్దని ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి సూచించారు.తాగునీటి వినియోగంపై శనివారం విలసవిల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అధ్యక్షతన జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో అమలాపురం కోఆర్డినేటర్ ఎం.రమేష్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ కె.సురేష్, పంచాయతీ కార్యదర్శి దాసరి కష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

జ్యాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్

ప్రజాశక్తి -మండపేట

ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయాలని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగుల్ని నిలువునా వైసిపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. **కొత్తపేట** వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారిందని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు విమర్శించారు. వాడపాలెం పార్టీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన సిఎం జగన్ నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి అమలాపురం పార్లమెంట్ యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, జిల్లా కార్యదర్శి మాసబత్తుల ఆనందరావు, రావులపాలెం మండల యువత అధ్యక్షులు మేడపాటి కాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొల్లవిల్లిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గొల్లవిల్లి సెంటర్ లో మండల రైస్ మిల్లర్లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం తహశీల్దార్ వెంకటేశ్వరి ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. తహశీల్దార్ వెంకటేశ్వరి సూచనల మేరకు మండలంలోని రైస్ మిల్లర్ లు అందరూ కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వేసవి అన్ని రోజులు ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామని రైస్ మిల్లర్, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు దోనిపాటి బాలమ్మ, మాజీ సర్పంచ్ అరిగెల నానాజీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'పోషణ్ పక్వాడ్'తో ఆరోగ్య సంరక్షణ

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషణ్ పక్వాడ్ తో ఆరోగ్య రక్షణ లభిస్తుందని కపిలేశ్వరపురం ఐసిడిఎస్ సిడిపిఒ ఎ.గజలక్ష్మి అన్నారు. పెదపళ్లలో శనివారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. **కొత్తపేట** గర్భిణులు పౌష్టి కాహారాన్ని తీసుకోవాలని ఎంపిపి మార్గన గంగాధర రావు, సర్పంచ్ బూసి విజయలక్ష్మి తదితరులు అన్నారు. గర్భిణులకు సామూహిక సీమమంతం కార్యక్రమాన్ని సిడిపిఒ అధ్యక్షత నిర్వహించారు.

డాక్టర్ యర్రంశెట్టికి అభినందనలు

ప్రజాశక్తి -మామిడికుదురు

దీప్తి డిగ్రీ కళాశాల ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ యర్రంశెట్టి విజయ్ సత్యప్రసాద్‌కు 2023 ఉత్తమ విభాగాధిపతి అవార్డుకు ఎంపికైనట్లు బెంగళూరుకు చెందిన ఐఎన్ఎస్‌సి ఇంటర్నేషనల్ స్కాలర్స్ సంస్థ నుంచి ఆయనకు శనివారం మెయిల్ అందినట్ల చెప్పారు. ఆయన ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ డివివి.సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తు

ప్రజాశక్తి-కొత్తపేట

రాష్ట్ర ప్రభుత్వం పేద, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కొరకు ప్రైవేటు పాఠశాలల్లో 1 వ తరగతిలో 25 శాతం సీట్లు ఉచితముగా పొందుటకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాసం కల్పించినదని ఎంఇఒ ఎం.హరి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యజేశారు. అర్హులైన అభ్యర్థులు డబ్ల్యూ.డబ్ల్యూ. డబ్ల్యూ. సంబంధిత సచివాలయం ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు.

ఆర్‌బికె నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరంలో నిర్మిస్తున్న ఆర్‌బికెను గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రాజరాజేశ్వరి, మండల జెఇ నాగేశ్వరరావులు శనివారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ 90 శాతం ఎన్ఆర్ఇజిఎస్, 10 శాతం అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ల నిధులు రూ.21.80 లక్షలతో ఆర్‌బికెను నిర్మిస్తున్నామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూరి చేసి రైతుల సేవల కోసం అందుబాటులో తీసుకొస్తామన్నారు.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాజమహేంద్రవరం వారి కోర్టులో

O.S.No. 1018/2022

Between:

మునిని వేంకటేశ్వరరావు ...వాది

మరియు

ప్రత్తి లక్ష్మి మరియు ఇద్దరు ...**ప్రతివాదులు**

1) ప్రత్తి లక్ష్మి, భర్త: వీరభద్రరావు, హిందూ, వయస్సు 38 సం॥లు, డో.నెం. 4-43, దివాన్‌చెరువు, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

2) నిమ్మల సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, హిందూ, వయస్సు 60 సం॥లు, డో.నెం. 4-120-2, దివాన్‌చెరువు, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై దావా గ్రంథములో 1,2 ప్రతివాదులు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం **ది.17-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలెను.** అలా హాజరు కాని ఎడల శ్రీ కోర్టు వారు 1,2 ప్రతివాదుల పరోక్షమున తీర్పు చెప్పెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

శ్రీ తవ్వల వీరేంద్రనాథ్

రాజమండ్రి, వాది తరుపు అడ్వకేట్,

01-4-23. రాజమండ్రి. సెల్: 98482 48060

CHANGE OF NAME

I, NERELLA VENKATA RANGAIAH GUPTA, S/o. Nerella China Venkata Subbaiah, aged 68 years, D.No. 74-11-10, Prakash Nagar, Danavaipeta, Rajamahendravaram Urban, E.G. District, A.P., I have changed my name from **NERELLA VENKATA RANGAIAH** (Old name) to **NERELLA VENKATA RANGAIAH GUPTA** (New name). Hence after all my documents and correspondence will be continue with my new name **NERELLA VENKATA RANGAIAH GUPTA.**

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం. 2/2022

బిట్వీన్:

మజ్జి నాగమణి వగైరా **...పిటీషనర్లు**

మరియు

గూడవిల్లి గోవిందరాజు వగైరా **...రెస్పాండెంట్లు**

నోటీసు

టు: ఆర్-7:

గండేటి కిషోర్ కుమార్, తండ్రి: చిన్నప్ప, వయస్సు 41 సం॥లు, డో.నెం. 1-113, మల్లివీడు గ్రామం, ఏలేశ్వరం మండలం.

పిటీషనర్లు పై నెంబరు ఐ.పి. దాఖలు చేసుకునియున్నందున సదరు ఐ.పి.లో ఆర్7 అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు మరియు లావాదేవీలు, బాకీలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.18-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు, ఆక్షపణలు ఉన్న ఎడల తెలియపరుచుకోవలెను.** లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బుగత వెంకట శివన్నారాయణ

అడ్వకేట్, ప్రత్తిపాడు. సెల్: 98490 64436